RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 130 మంగళవారం మార్చి 4 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# నిఘా నిద్రపోతుందా....?

-వాంకిడి రవాణా శాఖ తనిఖీ కేంద్రం మాటున రోజు లక్షల్లో అక్రమ వసూళ్లు ...? ఇందులో ఎవరి వాటాలు ఎంత...?

-వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ లో 500 కొడితేనే రైట్ టు రైట్ లేదా లారీ డ్రైవర్లకి తప్పని తిప్పలు ...?

-అమ్మ్యామ్యాల మత్తులో జోగుతున్న ఆర్టిఏ చెక్ పోస్ట్ అధికారులు...?

-వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అధికారులకి ఎందుకు ఇంత స్వేచ్ఛ ... లక్షల్లో జీతం ఆపై అక్రమ వసూళ్లు..?

-కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిఘా వ్యవస్థ నిద్రపోతుంది అని బహిరంగంగానే తెలుగు రాష్ట్రాల లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు ...?

-వాహనదారులను జలగల్లా పిలుస్తున్న వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ సిబ్బంది ...?

-తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమ వసూళ్లలో రాష్ట్ర స్థాయి రవాణా శాఖ అధికారులకు సైతం వాటాలు ఉన్నట్లు గుసగుసలు...?






స్టేట్ బ్యూరో మార్చి 4 (మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక) :వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ లో 500 కొడితేనే రైట్ టు రైట్ లేదా లారీ డ్రైవర్లకి తప్పని తిప్పలు .ఆమ్యామ్యాలా మత్తులో జోగుతున్న ఆర్టిఏ సిబ్బంది లక్షల్లో జీతం ఆ పై అక్రమ వసూళ్లు తిలా పాపం తలా పెరుకడు అన్నట్లుగా వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమ వసూళ్లలో రాష్ట్ర స్థాయి రవాణా శాఖ అధికారులకు సైతం వాటాలు ఉన్నట్లు గుసగుసలు. పైసా వసూల్...? దారిదోపిడి దొంగలను తలపిస్తున్న డబ్బులు వసూలు చేసేందుకు తమకు ఏదో ఉద్యోగం ఇచ్చినట్లుగా వ్యవహరిస్తున్న చెక్ పోస్ట్ అధికారులు తీరు అడ్డగోలుగా వాహన యజమానుల వద్ద దారిదోపిడికి పాల్పడుతున్న చెక్ పోస్ట్ అధికారుల ఉదంతమిది అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన వారే అవినీతి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని కాపాడుతున్న వైనమిది ఏకంగా జాతీయ రహదారి పక్కనే. ఈ రకంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడని సంబంధిత ఉన్నతాధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి నిబంధనలు పాటించని వారి నుంచి జరిమానా వసూలు చేసే ప్రభుత్వ ఖజానాకి జమ చేయాల్సిన అధికారులు తమ జేబులు నింపుకుంటున్న తీరు చర్చనీయాంశంగా మారింది తిలపాపం తలా పిడికెడు అన్నట్లుగా అక్రమంగా దండుకుంటున్న వాటిలో కొంత బాగాన్ని ఉన్నతాధికారులకు సైతం చేరవేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం . ఇప్పటికైనా వాంకిడి ఆర్టిఏ చెక్ పోస్ట్ అక్రమ వసూళ్లపై నిఘా వ్యవస్థ సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే వాంకిడి ఆర్టిఏ చెక్పోస్ట్ పై ఏసీబీ విజిలెన్స్ అధికారుల నిగా పెట్టి ఈ అక్రమవసూళ్ళకి పాల్పడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలుగు రాష్ట్రాల ఇటు మహారాష్ట్ర లారీ డ్రైవర్లు కోరుతున్నారు...



